ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G) , రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దినపత్రిక



విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను.
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్: 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ సోమవారం 08-9-2025 సంపుటి : 1 సంచిక :87 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-

## భారత్, రష్యాలకు దూరమయ్యాం

భారీ సుంకాల విధింపు నేపథ్యంలో భారత్- అమెరికా సంబంధాలు దెబ్బతిన్న సంగతి తెలిసిందే.



భారీ సుంకాల విధింపు నేపథ్యంలో భారత్- అమెరికా సంబంధాలు దెబ్బతిన్న సంగతి తెలిసిందే. దీనిపై తాజాగా డొనాల్డ్ ట్రంప్ మాట్లాడుతూ మిగతా 2లో

## ఉక్రెయిన్‌కు సహకరించే వారినీ లక్ష్యం చేసుకుంటాం: పుతిన్

ఉక్రెయిన్‌కు మద్దతుగా ఆ దేశంలో తమ దళాలను మోహరించే ఏ దేశాలనైనా తమ సైన్యం లక్ష్యంగా చేసుకుంటుందని రష్యా అధ్యక్షుడు పుతిన్ హెచ్చరించారు.



ఉక్రెయిన్‌కు మద్దతుగా ఆ దేశంలో తమ దళాలను మోహరించే ఏ దేశాలనైనా తమ సైన్యం లక్ష్యంగా చేసుకుంటుందని రష్యా అధ్యక్షుడు పుతిన్ హెచ్చరించారు. మిగతా 2లో

## అప్పుడు కుప్పంలో ఉప ఎన్నికలు వచ్చాయా?

ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే తురకపాలెంలో మరణాలు: వైసీపీ నేత అంబటి రాంబాబు
మూడు నెలల కాలంలో 30 మంది మృతి చెందారన్న అంబటి
త్రాగునీటి కలుషితమే తురకపాలెం మరణాలకు ప్రధాన కారణమని వ్యాఖ్య
గ్రామంలో పర్యటించిన వైసీపీ నేతల బృందం



ఈ నెల 18వ తేదీ నుంచి ఏపీ అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే.ఈ క్రమంలో ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు వైసీపీ ఎమ్మెల్యేలు ప్రతిపక్ష హోదా ఇవ్వలేదన్న కారణంగా అసెంబ్లీ సమావేశాలను బహిష్కరిస్తే ఆయా నియోజకవర్గాల్లో మిగతా 2లో

సీడాప్ శిక్షణతో జర్మనీలో ఉద్యోగాలు పొందిన యువతను విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేశ్ అభినందించారు.

సీడాప్ ద్వారా 5 ఏళ్లలో 50వేలమందికి విదేశీ ఉద్యోగాలు లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు.

5ఏళ్లలో 20లక్షల ఉద్యోగాల కల్పనకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నట్లు స్పష్టం చేశారు.

అంతర్జాతీయ స్థాయి అవకాశాలకు సీడాప్ ద్వారా శిక్షణ ఇస్తున్నట్లు.. ఇకపై చదువుతోపాటే విదేశీ భాషల్లో శిక్షణ ఇచ్చేలా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.

గ్రామీణ యువతకు ఇదో గోల్డెన్ అవకాశమని జర్మనీలో ఉద్యోగాలు పొందిన యువత తెలిపారు.

విదేశాల్లో నర్సింగ్ జాబ్ చేయాలనేది తమ కల అని, అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ కలలను సాకారం చేసుకున్నట్లు వివరించారు.

ఇకపై చదువుతోపాటే విదేశీ భాషల్లో శిక్షణ ఇచ్చేలా చర్యలు చేపట్టనున్నట్లు మంత్రి నారా లోకేశ్ ప్రకటించారు.

## ఇకపై చదువుతో పాటే విదేశీ భాషల్లో శిక్షణ

ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు టార్గెట్!

జర్మనీలో ఉద్యోగాలు పొందిన యువతకు లోకేశ్ విషెస్

ఫారిన్ వెళ్తుంటే తమ తల్లిదండ్రులు చాలా గర్వపడుతున్నారు

అంతర్జాతీయస్థాయి ఉద్యోగాల కల్పించాలన్నది సీఎం లక్ష్యం



అమరావతి: సీడాప్ శిక్షణతో జర్మనీలో ఉద్యోగాలు పొందిన యువతను విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేశ్ అభినందించారు. సీడాప్ ద్వారా 5 ఏళ్లలో 50వేలమందికి విదేశీ ఉద్యోగాలు లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. 5ఏళ్లలో 20లక్షల ఉద్యోగాల కల్పనకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నట్లు స్పష్టం చేశారు. అంతర్జాతీయ స్థాయి అవకాశాలకు మిగతా 2లో

### చంద్రబాబుతో సురవరానికి రాజకీయ విభేదాలు ఉన్నప్పటికీ... మంచి స్నేహం ఉండేది



- కర్నూలులో సురవరం సంస్మరణ సభ
- రాజకీయాలు పూర్తిగా భ్రష్టుపట్టాయన్న నారాయణ
- అధికారంలోకి వచ్చాక మేనిఫెస్టోలను పట్టించుకోవడం లేదని విమర్శ
- ప్రస్తుత రాజకీయ వ్యవస్థ పూర్తిగా భ్రష్టుపట్టిపోయిందని, ఇందులో కచ్చితంగా మార్పు రావాల్సిన అవసరం ఉందని సీపీఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ అన్నారు. మిగతా 2లో

### కేసీఆర్ ను విమర్శించడమే రేవంత్ రెడ్డి పనిగా పెట్టుకున్నారు



- కల్వకుంట్ల కవిత మతిభ్రమించి మాట్లాడుతున్నారని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుట్ల మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు హాట్ కామెంట్స్ చేశారు
- జిల్లా కేంద్రంలోని పార్టీ ఆఫీసులో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ తో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.

కల్వకుంట్ల కవిత మతిభ్రమించి మాట్లాడుతున్నారని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుట్ల మాజీ ఎమ్మెల్యే మిగతా 2లో

## టిడ్కో గృహ సముదాయాలు మార్చి 31 నాటికి అందుబాటులోకి

త్వరలో వాటిపై కూడా నిర్ణయం ఉంటుంది”

రాష్ట్రంలోని 163 టిడ్కో గృహ సముదాయాలు మార్చి 31 నాటికి అందుబాటులోకి రానున్నాయని మున్సిపల్‌శాఖ మంత్రి పి.నారాయణ తెలిపారు.

“2014-19 మధ్య సీఎం చంద్రబాబు 7లక్షల టిడ్కో గృహాలకు అనుమతించగా... అందులో 5లక్షల గృహాలకు పరిపాలనా అనుమతి తీసుకొని 4.74లక్షల గృహాల పనులు ప్రారంభించాం.



రాష్ట్రంలోని 163 టిడ్కో గృహ సముదాయాలు మార్చి 31 నాటికి అందుబాటులోకి రానున్నాయని మిగతా 2లో

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వెనుక పెద్ద స్కాం

జగన్ తెచ్చిన కాలేజీలను అమ్మేస్తున్నారు

జగన్ తెచ్చిన మెడికల్ కాలేజీలను ప్రభుత్వం చంపేస్తోందన్న రజని

కాలేజీల ప్రైవేటీకరణ వెనుక పెద్ద స్కాం దాగి ఉందని ఆరోపణ

పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేస్తున్నారని విమర్శ



జగన్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన మెడికల్ కాలేజీలను ప్రస్తుత ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా మిగతా 2లో

## మోదీ-ట్రంప్ బంధం చాలా ప్రత్యేకం



- అమెరికాతో భాగస్వామ్యానికి ప్రధాని అధిక ప్రాధాన్యం
- ఇటీవల మోదీని ‘మిత్రుడు’ అని పొగిడిన ట్రంప్
- వాణిజ్య ఉద్రిక్తతల నడుమ ఈ వ్యాఖ్యలకు ప్రాధాన్యం
- భారత దిగుమతులపై అమెరికా 50 శాతం టారిఫ్‌ల విధింపు మిగతా 2లోం

గత ప్రభుత్వ పాలకుల భూదోపిడీ విధానాన్ని ప్రజలకు వివరించండి

వీఆర్వోలు, వీఆర్ఏలులేని లోటు 20 నెలల పాలనలో కనిపించింది

ధరణితో పట్టిన దరిద్రాన్ని భూభారతితో వదిలించే ప్రయత్నం చేస్తున్నాం

ఇది ఉద్యోగం కాదు.. భావోద్వేగం.. సమయస్ఫూర్తి, సంయమనంతో మెలగండి

గ్రామ పాలనాధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం... నియామక పత్రాలు అందజేత

తెలంగాణలో అన్ని పోరాటాలు భూమి చుట్టూనే తిరిగాయని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

కొమురంభీమ్, చాకలి ఐలమ్మ, దొడ్డి కొమరయ్య, రావి నారాయణరెడ్డి తదితరులు భూమి కోసమే పోరాడారని తెలిపారు.

భూమికి, తెలంగాణ ప్రజలకు మధ్య ఉన్న బంధం.. తల్లీబిడ్డకు ఉన్న సంబంధమన్న ఆయన.. భూమిని ఆక్రమించుకోవాలని చూసిన వారిని తెలంగాణ ప్రజలు తరిమికొట్టారన్నారు.

గ్రామ పరిపాలన అధికారులకు (జీపీవో) నియామక పత్రాల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.


## ధరణి’తో పట్టుకున్న దరిద్రాన్ని ‘భూభారతి’తో తొలగించాం

భూసమస్యలన్నింటినీ పరిష్కరించండి

భూములు చెరబట్టేందుకే నాడు ధరణి భూతం..

హైదరాబాద్: తెలంగాణలో అన్ని పోరాటాలు భూమి చుట్టూనే తిరిగాయని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కొమురంభీమ్, చాకలి ఐలమ్మ, దొడ్డి కొమరయ్య, రావి నారాయణరెడ్డి తదితరులు భూమి కోసమే పోరాడారని తెలిపారు.భూమికి, తెలంగాణ ప్రజలకు మధ్య ఉన్న బంధం.. తల్లీబిడ్డకు ఉన్న సంబంధమన్న ఆయన.. మిగతా 2లో

గతంలో వీఆర్వో వ్యవస్థ రద్దు కారణంగా పేదలకు న్యాయం జరగలేదని.. వీఆర్వోలు, వీఆర్ఏలు లేని లోటు తమ 20 నెలల పాలనలో కనిపించిందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఇప్పుడు గ్రామ పాలనాధికారుల రూపంలో రెవెన్యూ సిబ్బంది పేదలకు సేవ చేస్తారని.. రైతుల సమస్యలు పరిష్కరించే బాధ్యత తీసుకుంటారని ఆశిస్తున్నామని చెప్పారు.



## రాజ్‌గోపాల్‌రెడ్డి విషయంలో కొంత కన్ఫ్యూజన్



- కాంగ్రెస్ పార్టీలో బ్రేకులే కాదు సడెన్ బ్రేకులు కూడా ఉంటాయని అంటున్నారు టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్.
- సీబీఐతో కాకుండా రాష్ట్ర దర్యాప్తు సంస్థలతో విచారణ చేయిస్తే బద్నాం చేసేవారు.

కాంగ్రెస్ పార్టీలో బ్రేకులే కాదు సడెన్ బ్రేకులు కూడా ఉంటాయని అంటున్నారు టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్. కాళేశ్వరం సీబీఐ విచారణ, కాంగ్రెస్ అంతర్గత వ్యవహారాలపై మిగతా 2లోం

# స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చెయ్యండి, పోటీ చేయించండి

365 రోజులు ప్రభుత్వాలని తిడుతూ ఉంటారుబీ ఏవేవో మాటలు చెపుతూ ఉంటారుబీ ప్రభుత్వం ఇలా ఉండాలి అలా ఉండాలి, పాలన అలా ఉండాలి ఇలా ఉండాలి అని వాగుతూ ఉంటారుబీ ఇంకా కుదిరితే పాలకులని ఏకంగా బాంబు పెట్టి చంపేయాలి అని కూడా చెపుతూ ఉంటారు. కానీ ఓ వెయ్యి రూపాయలు ఖర్చు పెట్టి ఎన్నికలలో మాత్రం నామినేషన్ వెయ్యరుబీ వారు అనుకుంటున్న విషయాలు ప్రజలకు వెళ్లి చెప్పరు. ఎన్నికలో గెలిచి పాలన చేపట్టాలి అని కోరుకోరు.



ప్రజాస్వామ్యం -ఎన్నికలు అనేవి ఏర్పాటు చేసింది భూమి మీద ఎవరూ ఉత్త మాటలు చెప్పి సమాజాన్ని భ్రష్టు పట్టించకుండా ఉండటం కోసం. ఎవరైతే అలా వాగుతూంటారో వాళ్ళు ఎన్నికలలో పోటీ చేసి వాళ్ళు అనుకున్న మార్పులు ప్రజలకు చెప్పి, ప్రజలను సమాధాన పరిచి, ఓట్లు పొంది, గెలిచి, వాళ్ళు చెపుతున్న మార్పులు చేయటం కోసం వాళ్లకి కూడా ఒక అవకాశం ఉంది అని చెప్పటం కోసం. కానీ, వీళ్ళు సీక్రెట్ గా నాలుగు గోడలు మధ్య నలుగురిలో మాట్లాడేసి ఆ మాటలను ఈ ప్రపంచం అంతా వినేసి వీళ్ళు కోరుకుంటున్నట్టు మారిపోవాలి అని కోరుకుంటారు. కనుక మిత్రులారా, మాటలు ఆపి ఓ వెయ్యి రూపాయలు ఖర్చు పెట్టి స్థానిక సంస్థల ఎన్నికలలో నామినేషన్ వెయ్యండి. మీరు చెప్పాలనుకున్న విషయాలు ప్రజలకు వెళ్లి చెప్పండి. మీరు గెలిస్తే మీరు, మోడీ గెలిస్తే మోడీ ని పాలించనీయండి. ప్రతి రోజూ ప్రతి క్షణం ప్రభుత్వ పాలన బాగాలేదు అని వాగకండి..ఈవీఎం ల టాంపరింగ్, ఎలక్షన్ రిగ్గింగి అని కూడా చెప్పకండి. ఈవీఎంల టాంపరింగ్, ఎలక్షన్ రిగ్గింగి అనేవి ప్రజలు పోటీ చెయ్యక పోవటం వలన జరుతున్నాయి. మీరు పోటీ చెయ్యటం మొదలు పెడితే ఆలోపాలు వాటంతట అవే సంవరింప బడతాయి. ఆల్రెడీ చాలా మంది పోటీ చేస్తున్నా రు కదా అంటారా? పోటీ చేస్తున్న అందరికీ సమాజం అనే భవాన ఉండకపోవచ్చు కదా. ప్రజలంతా హాయిగా కూర్చుంటే మేము మా జీవితాలు త్యాగం చెయ్యాలా అంటారు. ఒకడు వెయ్యికి, ఒకడు పది వేల కు ఒకడు లక్షకు అమ్ముడు పోతాడు. సిన్సియర్ గా ఉన్న ఒకరిద్దరి బలం దేనికి సరిపోదు. కనుక పోటీ చెయ్యండి లేదా మౌనం వహించండి. ఏదోకటి చెప్పకండి.

*Shaik Hussain*
*President*
*Reforms Party of India*

# టి.టి.ఇ కంపెనీ ఉద్యోగిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్

**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:** శ్రీకాళహస్తి నియోజకవర్గం, ఏర్పేడు మండలం వికృతమాల సమీపంలోని టి.టి.ఇ కంపెనీలో పనిచేస్తున్న సి.ఎస్.వో సూర్యరెడ్డి పై వెంటనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య మరియు యానాది సంఘం రాష్ట్ర కార్యదర్శి చందమామల కోటయ్య డిమాండ్ చేశారు. వివరాల్లోకి వెళ్లినట్లయితే ప్రకాశం జిల్లా వాసి భాగ్య నాయక్ గత ఆరు నెలలుగా ఈ కంపెనీలో సెక్యూరిటీగా పనిచేస్తున్నాడు. అయితే, రెండు రోజుల క్రితం సూర్యరెడ్డి అతడిని కార్యాలయానికి పిలిపించి లాటితో దాడి చేయడంతో పాటు కులం పేరుతో దూషించి, ప్రాణహానీ హెచ్చరికలు చేసినట్టు వారు ఆరోపించారు. దాంతో తీవ్ర గాయాలపాలైన భాగ్య నాయక్ ప్రస్తుతం శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అయినా ఇప్పటివరకు ఏర్పేడు పోలీసులు కేసు నమోదు చేయకపోవడం దుర్మార్గమని నాయకులు విమర్శించారు. జిల్లా ఎస్పీ వెంటనే స్పందించి సూర్యరెడ్డి పై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, లేనిపక్షంలో రేపటినుంచి దళిత, యానాది సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో పట్టణ కార్యదర్శి గోపి, ప్రజాసంఘాల నాయకులు తమీన్, రాఘవులు, శేఖర్, చాన్ భాష తదితరులు పాల్గొన్నారు.



# అన్నదాత పోరు పోస్టర్ ను ఆవిష్కరించిన శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూధన్ రెడ్డి

**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:** శ్రీకాళహస్తిలో 9 వ తేదీన పట్టణ వైఎస్సార్సీపీ కార్యాలయం నుంచి ఆర్డీఓ కార్యాలయం వరకు రైతులతో కలసి అన్నదాత పోరు కార్యక్రమం నిర్వహించనున్నారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతుల ఎరువుల కోతలపై 9 వ తేదీన అన్నదాత పోరు కార్యక్రమం జరగనున్నది. ఈ నేపథ్యంలో బియ్యపు మధుసూదన్ రెడ్డి గారు ఆదివారం వైఎస్ఆర్సిపి కార్యాలయం నందు వైయస్సార్సీ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి అన్నదాత పోరు కార్యక్రమం యొక్క పోస్టర్ ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బియ్యపు మధుసూధన్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు అవసరమైన యూరియా,ఎరువులను వెంటనే పంపిణీ చేయాలనీ, ఎరువులు పక్కదోవ పట్టిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి, పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి, ఉచిత పంటల భీమా పునరుద్ధించాలని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో చెవిరెడ్డి మధుసూధన్ రెడ్డి,ఉత్తరాజి శరవణ,ముత్తు, సిరాజ్, శ్రీవారి సురేష్,కంట ఉదయ్, ఫజల్,మధు రెడ్డి,పులి రామచంద్ర, ఆర్కాడు శంకర్,చుక్కల కిరణ్, పెరుమాళ్ చౌదరి,బావాజీ, మున్నా రాయల్, నారాయణ,జయకృష్ణ రెడ్డి,రవి తదితరులు పాల్గొనారు పాల్గొన్నారు..



# కోలాహలంగా - కోలా ఆనంద్ కి అభినందన సభ

**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా బాధ్యత స్వీకరించిన కోలా ఆనంద్ కి కూటమి నాయకులు పట్టణంలోని సరస్వతి ఆడిటోరియం నందు ఘన సన్మానం చేసి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ కోలా ఆనంద్ గెలిచినా ఓడినా, అధికారం ఉన్నా లేకపోయినా పార్టీలకు సంబంధం లేకుండా ఎవరు సహాయం అడిగినా కాదనుకుంటా, తన సాయ శక్తుల సహాయం చేస్తారని, ఒక్కసారి పరిచయము ఏర్పడితే ఎన్ని సంవత్సరాల తర్వాత అయినా అందరిని పేరు పెట్టి ఆప్యాయంగా పలకరిస్తూ అందరి మనసులలో స్థానం సంపాదించిన వ్యక్తి అని కొనియాడారు. అదేవిదంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ నాకు ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ కి, రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్ కి, జిల్లా అధ్యక్షుల సామంచి శ్రీనివాస్ కి, ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డికి, కేంద్ర మరియు రాష్ట్ర పెద్దలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన గరికపాటి చంద్ర, బిజెపి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్, రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు నిషేధ రాజు, చిత్తూరు చిట్టి బాబు, తెలుగుదేశం నాయకులు ముని రాజా యాదవ్, కాసరం రమేష్, వజ్రం కిషోర్, గుర్రప్ప శెట్టి, సుబ్బయ్య, విజయ్ కుమార్, జనసేన నాయకులు విజయ్, కొట్టే సాయి, బిజెపి జిల్లా పదాధికారులు , మండల అధ్యక్షులు, పదాధికారులు , సీనియర్ నాయకులు, యువ మోర్చా సభ్యులు, కోలా ఆనంద్ అభిమానులు, ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.



# ఈరోజు 07.09.2025 తేదీన వైయస్సార్సీపి పార్టీ ఆదేశాల మేరకు.

**కావలి: గాయత్రి వార్తలు**



రైతులకు సంఘీభావంగా రైతులు ఎదుర్కొంటున్నటువంటి యూరియా బ్లాక్ మార్కెట్ సమస్యల గురించి పంటల గిట్టుబాటు ధరల గురించి రాబోవు మంగళవారం అనగా (09.09.2025) తేదీన కావలి పట్టణంలోని ట్రంక్ రోడ్లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహానికి నివాళు లర్పించి ర్యాలీగా ఆర్డీవో గారి కార్యాలయానికి వెళ్లి రైతులకు ఎదురవుతున్న యూరియా బ్లాక్ మార్కెట్ సమస్యలు మరియు గిట్టుబాటు ధరలకు సంబంధించి ప్రభుత్వాన్ని నిలదీస్తూ శ్రీయుత ఆర్డిఓ గారికి మెమొరాండం సమర్పించడం జరుగుతుంది. పై కార్యక్రమం గురించి విపులంగా చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి , బోగోలు మండల సమన్వయకర్త మద్దిబోయిన వీర రఘు , అల్లూరు మండల సమన్వయకర్తలు నీలం సాయికుమార్ , దండా కృష్ణారెడ్డి , కావలి రూరల్ మండల అధ్యక్షులు ఆయన తిరుపతి, సన్నీ బోయిన ప్రసాద్ యాదవ్, జంపాని రాఘవులు మరియు కనుమరలపూడి నారాయణ, గంధం ప్రసన్నాంజనేయులు, కుందుర్తి కామయ్య, కనపర్తి రాజా నెల్లూరు వెంకటేశ్వర్ రెడ్డి, చెన్నుపాటి ప్రసాద్ రెడ్డి, కృష్ణారెడ్డి మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# పవన్ కళ్యాణ్ ఆశయాలే మా ఆశయాలు : పేట బ్రదర్స్

**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రివర్యులు కొణిదల పవన్ కళ్యాణ్ ఆశయాల మేరకు "మన పర్యావరణం మన బాధ్యత" అనే కార్యక్రమాన్ని శ్రీకాళహస్తి నియోజకవర్గంలో నెలలో రెండు సార్లు నిర్వహించాలనే నిర్ణయంతో జనసేన నాయకులు ముందుకు వచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ మొదటి శనివారం తొట్టంబేడు మండలం చిట్టతూరు పంచాయతీ పరిధిలో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల జనసేన నాయకులు పేట చంద్రశేఖర్, పేట చిరంజీవి, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, దినేష్, మహేష్, మనీ, నవీన్, రాజేష్ రెడ్డి, కళ్లిపూడి వెంకటేష్, సాయి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున సహకరించారు.



# గణపతి నవరాత్రి ఉత్సవాల్లో రికార్డు ధర సృష్టించిన లడ్డూ వేలం పాట...

**గాయత్రి వార్తలు:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట బస్టాండ్ సమీపంలో ఉన్న శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో 37 వ వార్షికోత్సవం సందర్భంగా 11 రోజులు పాటు జరిగిన గణపతి నవరాత్రి ఉత్సవాలు శనివారంతో ముగిశాయి. పూజలందుకున్న గణనాథుడి లడ్డూ వేలం పాటలో స్థానికుడు విజయసాయి సెల్ వరల్డ్ ప్రొప్రైటర్ శీమకుర్తి జితేంద్ర రూ. 2 లక్షలకు దక్కించుకొని రికార్డ్ సృష్టించారు. అశ్వారావుపేట గ్రామంలోనే గణనాథుడి లడ్డు వేలం ఈ స్థాయిలో రికార్డు సృష్టించటం ఇదే మొదటిసారి అని వేలం పాట పాడిన వారిని భక్తులు మెచ్చుకున్నారు. స్వామివారి ప్రసాదం దక్కించుకున్నందుకు శీమకుర్తి జితేంద్ర వారి కుటుంబం ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు, పాల్గొని గణనాథుని ఊరేగింపు కార్యక్రమం ఎంతో ఆనందంగా మేళతాళాలతో గణనాథుని సాగనంపటం జరిగింది.



# వినాయకుని లడ్డు వేలం పాట లో 3,52,000 లకు నాగేశ్వర్ గౌడ్ కైవసం..

**గాయత్రి వార్తలు:** మియాపూర్ యూత్ అసోసియేషన్ అద్వర్యంలో నిర్వహించిన గణపతి నవరాత్రి ఉత్సవాల్లో మియాపూర్ వాస్తవ్యులు, ఓ బి సి అధ్యక్షుడు రంగారెడ్డి జిల్లా అర్బన్ రాచమల్ల నాగేశ్వర్ గౌడ్ లడ్డు వేలం పాటలో 3,52,000 రూపాయలకు దకించుకున్నారు.లడ్డూ ను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ చేతుల మీదుగా అందుకొన్నారు. మరోక లడ్డూ లక్కీ డ్రా లో కలల్ శుభాన్ గౌడ్ కి రావటం జరిగింది.ఈ కార్యక్రమంలో బండారు రాంచందర్ ముధిరాజ్,రాచమల్ల వెంకటేష్ గౌడ్, వీరమల్ల వీరేందర్ గౌడ్, బండారు అశోక్ ముధిరాజ్, రాచమల్ల కృష్ణ గౌడ్, వీరమల్ల ప్రవీణ్ గౌడ్, వీరమల్ల ప్రశాంత్ గౌడ్, తాండ్ర రాజు గౌడ్, లక్ష్మినారాయణ ముధిరాజ్,బండారు గోపాల్ ముధిరాజ్,రాచమల్ల భాస్కర్ గౌడ్,యెల్లంకి శ్రీనివాస్ గౌడ్, ఎలియాస్ షరీఫ్,బందరు మోహన్ ముధిరాజ్,బండారు మహేందర్ ముధిరాజ్, తాండ్ర రాంచందర్ గౌడ్,మన్నె సురేష్ ముధిరాజ్, మన్నె విజయ్ ముధిరాజ్, బండారు శ్రీనివాస్ ముధిరాజ్, కందికొండ శ్రీనివాస గౌడ్,తాండ్ర శంకర్ గౌడ్,తాండ్ర రమేష్ గౌడ్, మునికొండ రాజు,శ్రీశైలం ముధిరాజ్, మన్నె నరేందర్ ముధిరాజ్, తధితరులు పాల్గొన్నారు.

# పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి

- రైతులకు నష్టపరిహారం వెంటనే చెల్లించాలి.
- సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు డిమాండ్.

**గాయత్రి వార్తలు:** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంటలు కొట్టుకుపోయి పంటలు నష్టపోయిన రైతాంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే గుర్తించి తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రములోని సిపిఎం కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మండలంలో భారీ వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులను గుర్తించాడంలో సంభందిత అధికారులు విఫలం చెందారని నామమాత్రంగా పరిశీలించి తూతూమంత్రంగా వర్షానికి కొట్టుకుపోయిన పంట పోలలను గుర్తించి పంటలు నష్టపోయిన రైతాంగాన్ని అన్యాయం చేశారని,భారీ వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులను పూర్తి స్థాయిలో పరిశీలించి పంటలు నష్టపోయిన ప్రతి ఒక రైతుకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు వూకంటి రవికుమార్,నిమ్మల మధు,గోపగాని లక్ష్మీ నరసయ్య,బైరు ప్రసాద్,మోడె రాంబాబు పాల్గొన్నారు.

# జూలై 10న ప్రపంచంలోనే అతిపెద్ద పేరెంట్-టీచర్ మీటింగ్ *MEGA PTM* నిర్వహించి గిన్నిస్ ప్రపంచ రికార్డును సాధించింది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.




గిన్నిస్ వరల్డ్ రికార్డును టీచర్స్ డే రోజున గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు, మానవ వనరుల అభివృద్ధి, ఐటి మరియు విద్యాశాఖల మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ గారు అందుకున్నారు. ఈ వేడుకలో పాఠశాల విద్యా కార్యదర్శి శ్రీ కోన శశిధర్ గారు, పాఠశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీ విజయ్ రామరాజు. వి ., గారు, ఇంటర్మీడియట్ విద్యా డైరెక్టర్ శ్రీమతి కృతికా శుక్లా ., గారు, ఐఏఎస్, సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీ బి. శ్రీనివాసరావు గారు పాల్గొన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, పాఠశాల యాజమాన్యం, పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు అంతా కలిపి 1.5 కోట్లు మంది భాగస్వామ్యమై ఈ విజయాన్ని సాధించారు. ఈ గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ ఉపాధ్యాయులకు, సమాజానికి గౌరవ సీఎం శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు అంకితం చేశారు.

# నవ్వుల చిత్రానికి శ్రీకారం

ఇటీవల కాలంలో వరుసగా సీరియస్ కథలతోనే ప్రయాణం చేస్తున్నారు హీరో అల్లరి నరేశ్. కానీ, ఇప్పుడు తన 65వ చిత్రం కోసం ఆయనకు బాగా అచ్చొచ్చిన కామెడీ జానర్‌లోకి అడుగు పెట్టారు. చంద్ర మోహన్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాని అన్నపూర్ణ స్టూడియోస్, హాస్య మూవీస్ సంస్థలు సంయుక్తంగా




నిర్మిస్తున్నాయి. వెన్నెల కిశోర్, నరేశ్ వీకే, శ్రీనివాస్ రెడ్డి తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రం శనివారం హైదరాబాద్‌లో పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది. ముహూర్తపు సన్నివేశానికి నాగచైతన్య క్లాప్ కొట్టగా.. బాబీ కెమెరా స్విచ్చాన్ చేశారు. వి.ఐ.ఆనంద్ గౌరవ దర్శకత్వం వహించారు. వశిష్ఠ, రామ్ అబ్బరాజు, విజయ్ కనకమేడల స్క్రిప్ట్‌ను నిర్మాతలకు అందించారు. "ఇది ఆద్యంతం వినోదాత్మకంగా సాగే కథతో రూపొందుతున్న సినిమా. అల్లరి నరేశ్ మునుపెన్నడూ చేయని సరికొత్త పాత్రలో అలరించనున్నారు. త్వరలో రెగ్యులర్ చిత్రీకరణ మొదలవుతుంది" అని చిత్ర వర్గాలు తెలిపాయి. ఈ కార్యక్రమంలో హర్ష్ శంకర్, సుప్రియ యార్లగడ్డ, అనిల్ సుంకర, జెమిని కిరణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ చిత్రానికి సంగీతం: చేతన్ భరద్వాజ్, ఛాయాగ్రహణం: రాంరెడ్డి.

# కొత్తగా భయపెడుతుంది.. కిష్కింధపురి



"వినూత్నమైన ఒక హారర్ కథతో రూపొందిన చిత్రమే మా... 'కిష్కింధపురి'. బెల్లంకొండ సాయిశ్రీనివాస్‌ని ఇలాంటి కథలో చూడటంతో ప్రేక్షకులకు కొత్త అనుభూతి కలుగుతుంది" అన్నారు సాహు గారపాటి. షైన్ స్క్రీన్స్ పతాకంపై ఆయన నిర్మించిన చిత్రమే 'కిష్కింధపురి'. బెల్లంకొండ సాయిశ్రీనివాస్‌కి జోడీగా అనుపమ పరమేశ్వరన్ నటించారు. కౌశిక్ పెగల్లపాటి దర్శకుడు. ఈ చిత్రం ఈ నెల 12న ప్రేక్షకుల ముందుకొస్తోంది. ఈ సందర్భంగా సాహు గారపాటి శనివారం హైదరాబాద్‌లో విలేకర్లతో ముచ్చటించారు. "తెలుగులో హారర్ కథలు చాలానే వచ్చాయి. థ్రిల్లర్, మిస్టరీ మేళవింపుగా రూపొందిన ఈ కథ మాత్రం చాలా కొత్తగా ఉంటుంది. ఒక రేడియో నుంచి వచ్చే వాయిస్, అది భయపెట్టే తీరు కొత్తగా ఉంటుంది. బెల్లంకొండ సాయిశ్రీనివాస్ ఎక్కువగా మాస్ కమర్షియల్ సినిమాలే చేశారు. ఆయన్ని ఓ సరికొత్త కథలో ఆవిష్కరించే ప్రయత్నమే ఈ చిత్రం. అనుపమ పరమేశ్వరన్ కూడా అందరూ ఆశ్చర్యపోయే పాత్రలో కనిపిస్తుంది. కిష్కింధపురి అనే ఒక ఊరు, దాని చుట్టూ తిరిగే కథే ఈ సినిమా". "కథలోని కొత్తదనమే నాకు ప్రేరణనిచ్చే విషయం. ఇప్పటివరకూ తెరపై రాలేదదనిపించిన కథాంశాల్ని భుజానికెత్తుకోవడం ఇష్టం. 'భగవంత్ కేసరి' సినిమాని మొదలు పెట్టేముందు మాకు జాతీయ పురస్కారం ఆలోచన లేదు. కానీ దర్శకుడు అనిల్ మాత్రం ఇది ప్రత్యేకమైన సినిమా అని చెబుతుండేవారు. బాలకృష్ణలాంటి ఒక పెద్ద హీరోకి, బలమైన సందేశం ఉన్న కమర్షియల్ కథ కుదరడం అరుదు అని, ఈ సినిమాకి అది కుదిరిందని చెప్పేవాడు. ఆ సినిమా ఫలితం మా నమ్మకాన్ని నిజం చేసింది". "ఫిల్మ్ మేకింగ్‌లోనూ, వ్యాపారంలోనూ చాలా మార్పులు వచ్చాయి. కొత్తతరం ఆలోచనలు మంచి ఫలితాన్నిస్తున్నాయి. కొత్త దర్శకులతో సినిమాలు చేయడానికి కారణం అదే. అగ్ర హీరోలతోనే ఎక్కువ సినిమాలు చేసే ఆలోచనలో ఉన్నాం. అగ్ర కథానాయకుడు చిరంజీవితో అనిల్ రావిపూడి దర్శకత్వంలో చేస్తున్న సినిమా కొత్త షెడ్యూల్ మొదలైపోయింది. ఆ సినిమా చిత్రీకరణ నవంబరు 15కి పూర్తవుతుంది. కార్మికుల సమ్మెతో 15 రోజులు చిత్రీకరణకి అంతరాయం కలిగినా, అనుకున్నట్టే సంక్రాంతికి సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తాం" అన్నారు సాహు.

# ధమాల్ 4 బ్రేకింగ్ న్యూస్



బ్రేకింగ్ న్యూస్.. మీ హృదయాల్ని దోచుకోవడానికి 'ధమాల్ 4' ముఠా రాబోతుందని అంటున్నారు బాలీవుడ్ హీరో అజయ్ దేవగణ్. హిందీ ప్రేక్షకుల్ని విశేషంగా ఆకట్టుకున్న 'ధమాల్' ఫ్రాంచైజీలో రూపొందుతున్న చిత్రమిది. రితేశ్ దేశ్‌ముఖ్, అర్షద్ వార్సీ, సంజయ్ మిశ్రా తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ కామెడీ డ్రామాకు ఇంద్ర కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ఈ సినిమా షూటింగ్ పూర్తయినట్లు తెలుపుతూ.. సామాజిక మాధ్యమాల వేదికగా కొన్ని ఫొటోలను పంచుకుంది చిత్రబృందం. ఆరు నెలల పాటు నిర్విరామంగా షూటింగ్ జరిగిందని, వచ్చే ఏడాది ఈద్ సందర్భంగా విడుదల కాబోతున్న ఈ సినిమాతో నవ్వుల పండగ మొదలవబోతుందని చిత్ర వర్గాలు వెల్లడించాయి. భూషణ్ కుమార్, క్రిషన్ కుమార్, అశోక్ థాకేరియా నిర్మిస్తున్నారు.



# థ్రిల్ చేసే విద్రోహి

రవి ప్రకాశ్, శివ కుమార్, చరిష్మా శ్రీకర్, సాయికి ప్రధాన పాత్రల్లో వీఎస్‌వీ తెరకెక్కిస్తున్న చిత్రం 'విద్రోహి'. విజ్జన వెంకట సుబ్రహ్మణ్యం నిర్మిస్తున్నారు. ఇటీవలే నిర్మాణానంతర పనులు పూర్తి చేసుకున్న ఈ సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే దర్శకుడు వి.వి.వినాయక్ ఈ చిత్ర తొలి గీతాన్ని విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. "ఈ చిత్ర కథ విన్నా. చాలా బాగుంది. ప్రేక్షకులకు తప్పక కనెక్ట్ అవుతుంది. ఇప్పుడు విడుదలైన పాట కూడా బాగుంది" అన్నారు. "ఇప్పటి వరకు రాని సరికొత్త కథతో సస్పెన్స్ క్రైమ్ థ్రిల్లర్‌గా ఈ చిత్రాన్ని రూపొందించాం. త్వరలో విడుదల తేదీని ప్రకటిస్తాం" అన్నారు దర్శకుడు వీఎస్‌వీ.

# డిసెంబరుపై అఖండ 2 గురి



నాలుగేళ్ల క్రితం డిసెంబరులో 'అఖండ'తో బాక్సాఫీస్ బరిలో దిగి భారీ విజయాన్ని అందుకున్నారు కథానాయకుడు నందమూరి బాలకృష్ణ. ఇప్పుడదే మ్యాజిక్‌ను 'అఖండ 2: తాండవం'తో పునరావృతం చేసేందుకు సమాయత్తమవుతున్నారు. బోయపాటి శ్రీను తెరకెక్కిస్తున్న ఈ పాన్ ఇండియా చిత్రాన్ని రామ్ ఆచంట, గోపి ఆచంట సంయుక్తంగా నిర్మిస్తున్నారు. సంయుక్తా మేనన్ కథానాయిక. ఆది పినిశెట్టి కీలక పాత్ర పోషిస్తున్నారు. ఎం.తేజస్విని నందమూరి సమర్పిస్తున్నారు. నిర్మాణాంతర పనుల్లో ఉన్న ఈ సినిమా డిసెంబరు తొలి వారంలో ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు సమాచారం. దీని కోసం ఆ నెల 5వ తేదీని ఖరారు చేయనున్నట్లు తెలిసింది. ఆధ్యాత్మిక అంశాలతో నిండిన ఈ మాస్ యాక్షన్ చిత్రంలో బాలకృష్ణ రెండు పాత్రల్లో అలరించనున్నారు. ఈ సినిమాకి తమన్ సంగీతమందిస్తుండగా.. సి.రామ్‌ప్రసాద్, సంతోశ్ డిటాకే ఛాయాగ్రాహకులుగా వ్యవహరిస్తున్నారు.



# యంగ్ గ్లోబల్ లీడర్స్ సదస్సులో భూమి పెడ్నేకర్

జెనీవాలో జరిగిన ప్రతిష్ఠాత్మక యంగ్ గ్లోబల్ లీడర్స్ సమ్మిట్ 2025లో పాల్గొన్న తొలి భారతీయ నటిగా నిలిచింది బాలీవుడ్ నాయిక భూమి పెడ్నేకర్. వరల్డ్ ఎకనామిక్ ఫోరం నిర్వహిస్తున్న ఈ సదస్సులో ప్రపంచవ్యాప్త సవాళ్లను చర్చించి అర్థవంతమైన మార్పును తీసుకురావడానికి పలు రంగాలలో గుర్తింపు తెచ్చుకున్న యువతరం వ్యక్తులు సమావేశం అయ్యారు. భూమి సామాజిక మాధ్యమాల ద్వారా ఈ సదస్సుకు సంబంధించిన ఆనందకరమైన క్షణాలను, అభిప్రాయాలను పంచుకున్నారు. ఆమె సినిమాల్లో బలమైన నాయికా ప్రాధాన్య పాత్రలు పోషించడమే కాదు పర్యావరణ పరిరక్షణకు తనవంతు కృషి చేస్తోంది. ఆమె తదుపరి వెబ్ సిరీస్ 'దల్దాల్'లో కనిపించనుంది. ఇందులో ఆమె పోలీసు పాత్రను పోషిస్తుంది.

# మనోజ్ మార్షల్ ఆర్ట్స్ తో తలపడనున్న తేజ..

## యాక్షన్ అడ్వెంచర్ తో థియేటర్లో దుమ్ములేవాల్సిందే!




సినిమాటోగ్రాఫర్, ఎడిటర్, రైటర్, డైరెక్టర్‌గా రాణించి మల్టీ టాలెంటెడ్‌గా ప్రూవ్ చేసుకున్న కార్తీక్ ఘట్టమనేని.. 'మిరాయ్' అనే సూపర్ హీరో సినిమాని తెరకెక్కించాడు. తేజ సజ్జా హీరోగా మంచు మనోజ్ విలన్‌గా నటించిన ఈ చిత్రాన్ని టీజీ విశ్వ ప్రసాద్ నిర్మించారు. ఈ నెల 12న సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా కార్తీక్ ఘట్టమనేని చెప్పిన విశేషాలు."అశోకుని వద్ద తొమ్మిది గ్రంథాలు ఉన్నాయనేది ఓ నమ్మకం. ఆ పుస్తకాలు దుష్టుల బారిన పడితే, వాటిని మన ఇతిహాసాల్లోని పరిష్కారాల ద్వారా ఎలా కాపాడవచ్చనేది 'మిరాయ్' ఐడియా. మన ఇతిహాసాలు, పురాణాల్లో ఎన్నో సమస్యలకు పరిష్కారాలు ఉంటాయనే నమ్మకంతో చేసిన కథ. ఈ కథని యాక్షన్ అడ్వంచర్‌గా ట్రీట్ చేశాం. ఇది కంప్లీట్‌గా ఫిక్షనల్. కథ దాదాపు ప్రజెంట్‌లోనే జరుగుతుంది. శ్రీలంక, నేపాల్, రాజస్తాన్, థాయ్‌లాండ్‌లోని లైవ్ లొకేషన్స్‌లో షూట్ చేశాం.మంచు పర్వతాల్లో, ఎడారుల్లో, అడవులు లాంటి రియల్ లొకేషన్స్‌లో తీశాం. మొత్తం షూటింగ్‌లో ఒక్క యాక్టర్‌కి కూడా కార్వాన్ లేదు. వారి సపోర్ట్ వలన ఈ సినిమా అవుట్‌పుట్ బాగా వచ్చింది. ఇందులో ఆరేడు యాక్షన్ సీక్వెన్స్‌లు ఉంటాయి. ఫాస్ట్ యాక్షన్ సీన్స్ కోసం తేజ థాయ్‌లాండ్‌లో స్పెషల్ ట్రైనింగ్ తీసుకున్నాడు. మనోజ్‌కి మార్షల్ ఆర్ట్స్‌లో అనుభవం ఉండటం మాకు హెల్ప్ అయ్యింది.తేజకి మదర్‌గా శ్రియా గారి పాత్ర చాలా కీలకం. తల్లీ కొడుకుల ఎమోషన్ హైలైట్‌గా ఉంటుంది. జయరాం అగస్త్య మునిగా, జగపతి బాబు తాంత్రిక గురువు పాత్రలో కనిపిస్తారు. అలాగే జటాయువు సోదరుడు సంపాతి పాత్రని స్ఫూర్తిగా తీసుకొని ఒక సీక్వెన్స్ చేశాం. అది చాలా సర్‌ప్రైజ్‌గా ఉంటుంది. దీనికోసం యానిమేట్రానిక్ టెక్నాలజీ ఉపయోగించాం. మా నిర్మాణ సంస్థ పీపుల్ మీడియానే వీఎఫ్ఎక్స్ వర్క్ కూడా చేయడంతో మాకు మరింత హెల్ప్ అయ్యింది. విశ్వప్రసాద్ గారు మా విజన్‌ను పూర్తిగా నమ్మారు. హరి గౌర మ్యూజిక్ కథను ఎలివేట్ చేసేలా ఉంటుంది. ఇక ఈ కథకు సీక్వెల్ చేసే పొటెన్షియాలిటీ ఉంది. మూవీ రిజల్ట్‌ని బట్టి ఆలోచిస్తాం".ఆగస్ట్ 28న రిలీజైన మిరాయ్ ట్రైలర్ అంచనాలు పెంచింది. అదిరిపోయే సినిమాటిక్ విజువల్స్?తో భారీ స్థాయిలో ఉంది. తేజ సజ్జా, మంచు మనోజ్ ఒకరినొకరు ఢీ అంటే ఢీ అనేలా విధ్వంసం సృష్టించారు. తేజ చేతిలో ఓ స్పెషల్ పవర్‌తో కూడిన స్టిక్ ఉంటే, మనోజ్ చేతిలో పదునైన ఖడ్గం క్యూరియాసిటీని పెంచేశాయి. సినిమా రిలీజ్ అయ్యాక ఎలాంటి భీభత్సం సృష్టించనుందో ఆసక్తి నెలకొంది.